నమస్తే తెలంగాణ

నాగర్‌కర్నూల్


5 | మహబూబ్‌నగర్, శనివారం 20 ఏప్రిల్ 2024 | NAGARKURNOOL

# నేడు ఆమనగల్లుకు కేటీఆర్..

- బీఆర్‌ఎస్‌కా ర్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం
- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



వెల్దండ, ఏప్రిల్ 19 : కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు శ్రీలక్ష్మి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నియోజకవర్గ బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నా రు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, ఇతర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో సమావేశమై మాట్లాడుతూ.. మేధావి, విద్యావంతుడైన ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. 4నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. 4నెలలుగా పాడి రైతులకు బిల్లులు లేవని, ఉచిత కరెంట్ ఊసేలేదన్నారు. మిషన్ భగీరథకు జ్వరం వచ్చిందని, హైదరాబాద్‌లో రెండ్రోజులకోసారి నీళ్లు వస్తున్నాయన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఇతర నాయకులు పాల్గొన్నారు.



వెల్దండలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# సర్కారుపై పెరిగిన వ్యతిరేకత

- మతం పేరుతో బీజేపీ ఓట్ల రాజకీయం
- పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి
- సాయిబాబా ఆలయంలో నామినేషన్‌పత్రా లకు పూజలు




విండో చైర్మన్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ మన్నె

నవాబ్‌పేట, ఏప్రిల్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత మొదలైందని బీఆర్‌ఎస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. స్వగ్రామమైన నవాబ్‌పేట మండలం గురుకుంట సాయిబాబ ఆలయంలో శుక్రవారం తన కుటుంబసభ్యులతో కలిసి ఎంపీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మొదటి నామినేషన్ సెట్ పత్రాలకు అర్చకులు మంత్రోచ్చారణల మధ్య పూజలు చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ అధికారం చేపట్టిన తక్కువ కాలంలోనే వ్యతిరేకత మూటగట్టుకున్న ప్రభుత్వం ఇదేనని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇస్తామన్న ఏ ఒక్క పథకాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని కేవలం బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి మహిళల మధ్య గొడవలు సృ ష్టించిందన్నారు. బీజేపీ నాయకులు మతం పేర, ఆ లయాల పేర ఓట్లు అభ్యర్థించడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ పదేండ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షే మ పథకాలే తమ ప్రచార అస్త్రాలని స్పష్టం చేశారు. రెండోసారి తనకు అవకాశమిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు, నాయకులు ప్రతాప్, కృష్ణారెడ్డి, రవి, జంగయ్య, హన్మంతు ఉన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిన సింగిల్‌విండో మాజీ చైర్మన్**

హన్వాడ, ఏప్రిల్ 19 : సింగిల్‌విండో మాజీ చైర్మన్, ప్రస్తుత సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాసులు శుక్రవారం హన్వాడలో బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఆ పార్టీలో చేరానని, అందులో గ్రూపు రాజకీయాలను భరించలేక బీఆర్‌ఎస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొండ లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ నాగన్న, మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ జంబులయ్య ఉన్నారు.



ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

# ఎన్టీఆర్ కళాశాలలో స్పోర్ట్స్‌మీట్ డే



బహుమతులందుకున్న విద్యార్థులతో కళాశాల బృందం

పాలమూరు, ఏప్రిల్ 19 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ఫిజికల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గ్రాండ్ స్పోర్ట్స్ మీట్ డే నిర్వహించారు. గత నెలలో 12విభాగాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ డీజీసీ ఉమెన్ కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా క్రీడల, యువజన సర్వీసుల అధికారి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థులకు అవసరమన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సత్యభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, విజేత వెంకట్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్, అమీనా ముంతాజ్‌జహాన్, కో-ఆర్డినేటర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపై పిడుగు

- తప్పిన పెను ప్రమాదం

వెల్దండ, ఏప్రిల్ 19 : ఇంటిపై పిడుగుపడిన ఘటన వెల్దండ మండలం నారాయణపూర్‌లో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. నారాయణపూర్‌లో శుక్రవారం సాయంత్రం భారీ గాలి దుమారం, ఉరుములు మెరుపులు వచ్చాయి. ఈ క్రమంలో సిరమోని జంగయ్య ఇంటిపై పిడుగు పడింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పిడుగు ధాటికి కొం త స్లాబ్, బాత్రూం రేకులు ధ్వంసం కాగా కొన్ని దుస్తులు దగ్ధమైనట్లు బాధితుడు తెలిపాడు. ఇంటి వెనుక ఉన్న రేణుక, దేరంగుల జంగయ్య పిడుగు ధాటికి కిందపడినట్లు మాజీ సర్పంచ్ అంజినాయక్ తెలిపారు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్‌తోపాటు ఉపసర్పంచ్ సురేశ్ తదితరులు డిమాండ్ చేశారు.

## కీచక ఉపాధ్యాయుడి సస్పెన్షన్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 19 : మూగ యువతితో అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్‌ను కలెక్టర్ సస్పెండ్ చేసిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లిలో చోటుచేసుకున్నది. డీఈవో గోవిందరాజులు కథనం మేరకు.. బిజినేపల్లి జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్న మాసయ్య మూగ యువతితో అసభ్యకరంగా ప్రవర్తించిన కారణం గా కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు శుక్రవారం ప్రకటనలో తెలిపారు.



మహబూబ్‌నగర్‌లో రిటర్నింగ్ అధికారి రవినాయక్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, హాజరైన సీఎం రేవంత్

## రెండోరోజు ఆరు నామినేషన్లు..

రెండోరోజైన శుక్రవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఐదు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌కు ఒకటి మొత్తం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి తరపున ప్రతిపాదకులు టి.శ్రీధర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్.. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్‌రెడ్డి, జైపాల్‌యాదవ్‌తో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. మహబూబ్‌నగర్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డి రెండు సెట్లను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా హరీందర్‌రెడ్డి, ఎస్. సరోజనమ్మ, ఉమాశంకర్ నామినేషన్ వేశారు.



నాగర్‌కర్నూల్‌లో రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, చిత్రంలో నిరంజన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్‌రెడ్డి, జైపాల్‌యాదవ్

# పాలమూరుపై ఫోకస్

- పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపుపై 'గులాబీ' ధీమా
- మహబూబ్‌నగర్‌లో హ్యాట్రిక్ విజయంతో శ్రేణుల్లో ఉత్సాహం
- బీఆర్‌ఎస్ అభ్యర్థుల తరపున అధినేత కేసీఆర్ ప్రచారం
- పీఎం మోదీ, అమిత్ షా సభలకు బీజేపీ ప్లాన్
- మహబూబ్‌నగర్‌లో నామినేషన్‌కు హాజరైన సీఎం
- రేవంత్ సొంతజిల్లా కావడంతో పాలమూరుపైనే అందరి దృష్టి
- పాలమూరు, నాగర్‌కర్నూల్ సెగ్మెంట్లలో రెండోరోజు ఆరు నామినేషన్లు దాఖలు



ఎంపీ మన్నె తరపున నామినేషన్ వేస్తున్న శ్రీధర్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలు ఉమ్మడి జిల్లాపై ఫోకస్ పెట్టాయి. మహబూబ్‌నగర్‌లో వరుసగా మూడుసార్లు విజయం సాధించిన గులాబీ పార్టీ ఈసారి కూడా గెలుపుపై ధీమాలో ఉన్నది. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో అభ్యర్థులకు మద్దతుగా గులాబీ బాస్ ప్రచారం చేపట్టనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే రెండుసార్లు ప్రచారంలో పాల్గొనగా బీజేపీ కూడా ప్రధాని మోదీ, అమిత్‌షాతో ప్రచారానికి ప్లాన్ చేస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న మొదటి పార్లమెంట్ ఎన్నికలు, సీఎం రేవంత్ సొంత జిల్లా కావడంతో అన్ని పార్టీలు పాలమూరుపైనే దృష్టి పెట్టాయి. ఎలాగైనా అధికార పార్టీని ఓడించాలని బీఆర్‌ఎస్, బీజేపీ కంకణం కట్టుకున్నాయి. ఇప్పటికే రెండు ఎంపీ స్థానాలకు అభ్యర్థులు ఖరారు కాగా వారంతా ప్రచారంలో బిజీ అయిపోయారు. మరోవైపు అధికార యంత్రాంగం ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ల ప్రక్రియను కొనసాగిస్తున్నారు. రెండో రోజు ఉమ్మడి జిల్లాలో మొత్తం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌కు సీఎం హాజరై అభ్యర్థితో కలిసి రిటర్నింగ్ అధికారికి నామపత్రాలను అందజేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ తన నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుంచి ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు..

***కాంగ్రెస్‌కు ఓటమి భయం..***

పార్లమెంట్ ఎన్నికలు సీఎం సొంత జిల్లాలో ఆ పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. అభ్యర్థి తరపున సీఎం రెండుసార్లు ప్రచారం చేయడమే ఇందుకు నిదర్శనం. అంతకుముందు కోస్గిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం ఏకంగా పాలమూరు పార్లమెంట్ అభ్యర్థిని ప్రకటించి ఆశావహుల ఆశలపై నీళ్లు చల్లారు. ఆ తర్వాత నారాయణపేటలో జరిగిన జనజాతర సభలో సీఎం పాల్గొని అభ్యర్థి తరపున ప్రచారం చేశారు. సొంత జిల్లా కావడంతో ఏకంగా నామినేషన్‌కు సైతం హాజరయ్యారు. కాగా హస్తం అభ్యర్థికి బీఆర్‌ఎస్, బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదురవుతున్నది. ఈ నేపథ్యంలోనే గులాబీ, కమలం పార్టీ నేతలకు కాంగ్రెస్ నాయకులు గాలం వేస్తున్నారు.

***ప్రచారానికి గులాబీ బాస్..***

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పట్టు సాధించేందుకు బీఆర్‌ఎస్ ప్రయత్నిస్తున్నది. కేసీఆర్ 2009లో ఎంపీగా గెలిచి 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. ఆ తర్వాత జరిగిన వరుస ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో కూడా 2014, 2019లో గులాబీ అభ్యర్థులు గెలుపుజెండా ఎగురవేశారు. ఈసారి కూడా గులాబీ బావుటా ఎగురవేయాలని నేతలు కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. ఈక్రమంలోనే ఎంపీ అభ్యర్థుల ప్రచారానికి బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రానున్నారు. ఈ మేరకు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కేసీఆర్ టూర్ షెడ్యూల్‌ను ఖరారు చేస్తున్నారు.

# వంచనకు మారుపేరు కాంగ్రెస్

- మాజీమ ంత్రినిరం జన్‌రెడ్డి
- ప్రజల గొంతుక పార్లమెంట్‌లో వినిపిస్తా.. : బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థిఆ ర్‌ఎస్‌ప్రవీ ణ్‌కుమార్



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి


నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ) : వంచన, మోసం, దగాకు కాంగ్రెస్ మారుపేరని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్వజమెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 420 హామీలిచ్చి ప్రజలను వంచించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నిరుద్యోగులను మరే పార్టీ ఇంతగా మోసగించలేదన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో పార్లమెంట్ ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్‌కు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్‌యాదవ్‌తో కలిసి ఆర్‌ఎస్‌పీ తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ వద్ద మాజీ మంత్రి సింగిరెడ్డి మాట్లాడారు. బీజేపీ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం రెట్టింపు ఏమైందన్నారు. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రధాని మోదీ ఏ రంగంలో అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తెల్లారగానే ఉద్యోగం వస్తుందన్న భ్రమ కల్పించి విపరీతమైన ద్వేషం, వ్యతిరేకతను పెంచారన్నారు. అమ్మాయిలకు స్కూటీలు, ని రుద్యోగ భృతి ఇస్తామని, గ్యారెంటీ లేకుండా రూ.5 లక్ష లు.. ఇలా ఎన్నో చెప్పి అధికారం చేపట్టి ఐదు నెలలవుతున్నా మెగా డీఎస్సీ ఊసే లేదన్నారు. రైతుబంధు రూ.15వేలు ఇస్తామని నోట్లో నీళ్లు ఊరించారని, రూ.500 బోనస్‌తో వడ్లు కొంటామని చెప్పారని.. ఇప్పుడేమో యా సంగి వడ్లు కొనే నాథుడే లేరన్నారు. ధాన్యం కొనుగోళ్లకు రైతులు ఎక్కడికక్కడ పడిగాపులు కాస్తున్నారన్నారు.

***కందనూలును ప్రపంచపటంలో నిలుపుతా: ఆర్‌ఎస్‌పీ***

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రపంచపటంలో నిలిపేలా పనిచేస్తానని ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నిస్వార్థం, అకుంఠిత దీక్షతో పార్లమెంట్‌లో ప్రజల గొంతుక వినిపిస్తానన్నారు. ప్రజల నుం చి తనకు విశేష స్పందన వస్తున్నదని, ఒక్క పిలుపుతో 25వేల మంది నామినేషన్‌కు రూ.25వేల చందా ఇచ్చి మద్దతు ప్రకటించారన్నారు. బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ కల్వకుర్తి జెడ్పీటీసీగా ఉండి గ్రామాల్లో తిరగకపోతే కనిపించడం లేదంటూ ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేశారని, ఎంపీ రాము లు 260రోజులు పార్లమెంట్ నడిస్తే కే వలం 6నిమిషాలు మాత్రమే మాట్లాడారని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి ఇంట్లో డాక్టర్లున్నా పేదలకు సేవ చేసింది లేదని, హాయ్.. బాయ్ అని పలకరింపులు తప్పా.. అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. విద్యావంతులు, యువత, మేధావులు, ప్రజలంతా త నకు మద్దతిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి అభిలాష్‌రావు, నాగం శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***బీజేపీతో రాజ్యాంగానికి ప్రమాదం***

కొల్లాపూర్, ఏప్రిల్ 19 : కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి ప్రమాదం తప్పదని ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, ఆ పార్టీ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జి రంగినేని అభిలాష్‌రావు, పార్టీ శ్రేణులతో కలిసి కొల్లాపూర్‌లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ప్రవీణ్‌కుమార్ అభ్యర్థించారు. కాంగ్రెస్ నాయకులు మళ్లీ మాయమాటలతో మభ్యపెట్టి లబ్ధి పొందడానికి చూస్తున్నారని, వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కేసీఆర్ పాలనలో కష్టాలు ఎరగని ప్రజలు నాలుగు నెలల రేవంత్‌రెడ్డి పాలనలో కరెంట్, తాగు, సాగునీటి గోస అనుభవించారన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ అని చెప్పిన సీఎం.. ఇప్పుడు ఓట్ల కోసం ఆగస్టు 15న మాఫీ చేస్తామనడం విడ్డూరమన్నారు. హామీలను తుం గలో తొక్కిన కాంగ్రెస్ నాయకులకు కర్రు కాల్చి వాతపెట్టాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే రాష్ట్రంలో కరువు దాపురించి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అయినా ప్రభుత్వం స్పందించడంలేదని ఆరోపించారు. స్థానికేతరుడైన మల్లురవి గతంలో ఎంపీ, ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి ఏం అభివృద్ధి చేశాడో చెప్పాలన్నారు. రాములు ఎంపీగా ఎలాంటి అభివృద్ధి చేయకపోగా తన కొడుకుకు ఎంపీ టికెట్ కోసం బీజేపీలో చేరి, బీఆర్‌ఎస్‌కు ద్రోహం చేశారన్నారు. అధికార పార్టీ నాయకుల బెది రించినా, ప్రలోభాలకు గురిచేసినా సంఘటితంగా పని చేయాలని కోరారు. రోడ్ షోలో బీఆర్‌ఎస్ నాయకులు జంబులయ్య, రాంచందర్‌యాదవ్, నిరంజన్, కౌన్సిలర్ కృష్ణ పాల్గొన్నారు




కొల్లాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ప్రచారం చేస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

**ఐకమత్యంతో ముందుకుసాగాలి..**

కల్వకుర్తి, ఏప్రిల్ 19 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని పేదింటి బిడ్డల భవిష్‌త్‌ను గొప్పగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తానని బీఆర్‌ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కల్వకుర్తి సమీపంలోని కల్వకుర్తి- శ్రీశైలం ప్రధాన రహదారిపై తెలంగాణ బ్లాక్ వాయిస్ వ్యవస్థాపకుడు శ్రీధర్ గోవింద్ ఆధ్వర్యంలో నామినేషన్ డిపాజిట్ కోసం 'ఆర్‌ఎస్ సపోర్టర్ మీట్' ద్వారా సేకరించిన విరాళాలు రూ.17,500ను అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌పీ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు తనపై చూపుతున్న ఆదరాభిమానాలు తన బాధ్యతను మరింత పెం చాయన్నారు. తనపై అభిమానంతో విరాళం సేకరించడం చాలా గొప్ప విషయమన్నారు. అంతకుముందు ప్రవీణ్‌కుమార్‌కు ఆయన అభిమానులు స్వాగతం పలికి సత్కరించారు.

## ఎండిన గొంతుకు భగీరథ నీళ్లే అమృతధార







రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో మనుషులతో పాటు పశుపక్షాదులు సైతం ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. చెరువులు, కుంటలు నీళ్లులేక వట్టి బోవడం.. బోర్లల్లో భూగర్భ జలాలు అడుగంటాయి. దీంతో దప్పిక తీర్చు కోవడానికి మనుషులు ఎన్ని కష్టాలు పడుతున్నారో.. జంతువులు, పక్షులు కూడా తల్లడిల్లుతున్నాయి. ఈ క్రమంలో వనపర్తి జిల్లా కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి స్టేజీ సమీపంలోని మిషన్ భగీరథ పైపులైన్ వద్ద చిన్న ధారగా లీకవుతున్న నీటితో దాహం తీర్చుకునేందుకు పక్షులు వెంపర్లాడాయి. ఒకదాని తర్వాత మరోటి అక్కడికి చేరుకొని ఎండుతున్న గొంతులోకి నీటి ధారను పోసుకున్నాయి. అలాగే ఎండ వేడిమి నుంచి సేద తీరేందుకు వాటి శరీరాలను నీటితో తడుపుకొని సేదతీరాయి. వీటితోపాటు అటుగా వెళ్తున్న బాటసారులు సైతం ఈ నీటితో దాహార్తిని తీర్చుకుంటున్న దృశ్యాలను 'నమస్తే తెలంగాణ' క్లిక్ మనిపించింది.

- ఎం.యాదిరెడ్డి, వనపర్తి ఫొటోగ్రాఫర్